# సింగరేణి ప్రైవేటీకరణ యోచనను కేంద్రం విరమించుకోవాలి




కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ సింగరేణి భవన్ ఎదుట ఆందోళన చేపట్టిన పలు సంఘాలు ప్రతినిధులు

తెలుగుయూనివర్సిటీ, డిసెంబర్ 20: సింగరేణిని ప్రైవేటీకరణ చేయాలనే కేంద్ర ప్రభుత్వ యోచనను తక్షణమే విరమించుకోవాలని మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న మాదిగ కోరారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణతో ఉపాధి కోల్పోతున్న దళిత కుటుంబాలు సింగరేణిని రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. సైఫాబాద్‌లో గల సింగరేణి భవన్ ముందు సోమవారం పలు మాదిగ సంఘాల ఐక్యకార్యాచరణ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి భూమన్న మాదిగ మాట్లాడుతూ.. సింగరేణిలోని కేంద్ర ప్రభుత్వం 49 శాతం వాటాను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసి పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థగా మార్చేలా కృషి చేయాలని సూచించారు. తెలంగాణ మాదిగ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ మాట్లాడుతూ.. సింగరేణిలో లక్షా 20వేల మంది పని చేస్తున్నారని, వారిలో 32 వేల మంది దళిత కార్మికులేనని పేర్కొన్నారు. దండోరా జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం మాదిగ, మాదిగ ఉపకులాల ఐక్యవేదిక అధ్యక్షులు చింతల రాజ లింగం, దండోరా రాష్ట్ర అధ్యక్షులు మల్లేష్ మాదిగ మాట్లాడుతూ.. సింగరేణి ప్రైవేటీకరణతో మాదిగ కుటుంబాలు వీధినపడి ఉపాధిలేక ఆత్మహత్యలు చేసుకునే ప్రమాదం ఉందన్నారు. సింగరేణిని ప్రవేటీకరిస్తే కేంద్ర ప్రభుత్వానికి తగినరీతిలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. రిజర్వేషన్లను కాపాడుకునే పోరాటంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘాల నేతలు కృష్ణమూర్తి, సాయిలు, ఈదురు అంజలి, గంగాభవానీ, లక్ష్మమ్మ, సుబ్బమ్మ పాల్గొన్నారు.

Scanned with OKEN Scanner


# ప్రైవేటీకరణపై వెనక్కి తగ్గాలి

## సింగరేణి కార్యాలయం ముందు మాదిగ సంఘాల ఆందోళన

**నాంపల్లి (హైదరాబాద్):** సింగరేణి ప్రైవేటీకరణ యోచనను కేంద్రప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని పలు మాదిగ సంఘాల నేతలు డిమాండ్ చేశారు. సింగరేణిలో 49 శాతం ఉన్న కేంద్రప్రభుత్వం వాటాను రాష్ట్రప్రభుత్వమే కొనుగోలు చేసి పూర్తిగా ప్రభుత్వరంగ సంస్థగా మార్చాలని డిమాండ్ చేశారు. సింగరేణి ప్రైవేటీకరణను విరమించుకోవాలని సోమవారం లక్డీకాపూల్‌లోని సింగరేణి కార్యాలయం ముందు పలు మాదిగ సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు భూమన్న మాదిగ, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు కనకరాజు మాదిగ, జాతీయ అధ్యక్షుడు బలరాం మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్ మాదిగ, ఉపకులాల ఐక్యవేదిక అధ్యక్షుడు రాజలింగం తదితరులు హాజరై మాట్లాడారు. గనుల్లో పనిచేయడం ప్రమాదకరమైన ఉద్యోగమే అయినప్పటికీ ఎంతోమంది దళితులు ప్రాణాలకు తెగించి సింగరేణిలో ఉద్యోగం చేస్తున్నారని తెలిపారు. సింగరేణిలో లక్షా 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, వారిలో 32 వేల మంది దళిత కార్మికులు, 12 వేల మంది ఎస్టీలు, బీసీలు, ఇతరులు కలిపి 40 వేల మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. బీజేపీ దేశంలోని ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ రిజర్వేషన్లను ఎత్తివేసే కుట్రకు పాల్పడుతోందని వారు ఆరోపించారు.

Scanned with OKEN Scanner

# ఎస్సీ వర్గీకరణ హామీని నిలబెట్టుకోవాలి



**సమావేశంలో మాట్లాడుతున్న కనకరాజు మాదిగ**

**చిక్కడపల్లి:** ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేనిపక్షంలో 2, 3 తేదీల్లో బీజేపీ తలపెట్టిన జాతీయ సమావేశాలను అడ్డుకుంటామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా హెచ్చరించింది. గురువారం గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్‌డీ) వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి రాగానే 100రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి అనేక సంవత్సరాలు అవుతున్నా చేయకుండా మాదిగలను మోసం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఎస్సీ వర్గీకరణపై తీర్మాణం చేసి లేఖను కేంద్రానికి పంపించారని వివరించారు. కేంద్ర ప్రభుత్వం దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తుందని ధ్వజమెత్తారు. మంత్రి కిషన్‌రెడ్డి కూడా ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని లేని పక్షంలో ఆయన ఇంటిని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జె.శ్రీనివాస్ మాదిగ, మురళి మాదిగ, గిరిబాబు, కొత్తపల్లిరాజు, బి.రవీందర్ కుమార్, సుధాకర్, బాలమల్లేష్, గణేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Scanned with OKEN Scanner

# బీజేపీ సమావేశాలను అడ్డుకుంటాం

## ● తెలంగాణ మాదిగ హక్కుల దండోరా

**చిక్కడపల్లి, జూన్ 30(ఆంధ్రజ్యోతి):** ఎస్సీ వర్గీకరణ చేస్తామని మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, లేని పక్షంలో 2, 3 తేదీల్లో బీజేపీ తలపెట్టిన జాతీయ సమావేశాలను అడ్డుకుంటామని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా(టీఎంహెచ్‌డీ) హెచ్చరించింది. గురువారం గాంధీనగర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి రాగానే 100 రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి ఎనిమిది సంవత్సరాలు అవుతున్నా చేయకుండా మాదిగలను మోసం చేసిందని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం కేసీఆర్ ఎస్సీ వర్గీకరణపై తీర్మానం చేసి లేఖను కేంద్రానికి పంపించారని వివరించారు. కానీ కేంద్ర ప్రభుత్వం దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తోందని అన్నారు. మంత్రి కిషన్‌రెడ్డి మాట నిలబెట్టుకోవాలని లేని పక్షంలో ఆయన ఇంటిని కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల శ్రీనివాస్ మాదిగ, మురళి మాదిగ, గిరిబాబు, కొత్తపల్లి రాజు, బి.రవీందరకుమార్, జార్జి, సుధాకర్, బాలమల్లేశ్, గణేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు అరుంధతినగర్ బస్తీలో అంబేడ్కర్, జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు నివాళులర్పించారు.

Scanned with OKEN Scanner

హైదరాబాద్ శనివారం 17 సెప్టెంబర్ 2022 నమస్తే తెలంగాణ

గిరిజనులతో కలిసి నృత్యాలు చేస్తున్న గిడ్డంగుల సంస్థ చైర్మన్ సాయిచంద్

## పార్లమెంట్ భవనానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టాలి

రాష్ట్ర సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టి సీఎం కేసీఆర్ సముచిత నిర్ణయం తీసుకున్నారని పలువురు దళిత సంఘాల నేతలు అన్నారు. సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టడాన్ని హర్షిస్తూ శుక్రవారం మాదిగ హక్కుల దండోరా, మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్, ఎస్సీ ఉపకులాల ఐక్యవేదిక, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘాల నేతలు జన్ను కనకరాజు, కొక్కెర భూమన్న, చింతల రాజలింగం, మల్లేశ్, యాదన్న, వేముల బలరాం, కృష్ణమూర్తి, సాయినాథ్ తదితరులు ట్యాంక్‌బండ్‌పై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీజేపీ నేతలకు చిత్త శుద్ధి ఉంటే పార్లమెంట్ భవనానికి కూడా అంబేద్కర్ పేరు పెట్టాలని వారు డిమాండ్ చేశారు.




అంబేద్కర్‌కు నివాళులర్పిస్తున్న దళిత సంఘాల నేతలు

Scanned with OKEN Scanner

www.andhrajyothy.com | ఆంధ్రజ్యోతి

# 'ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి'



సమావేశంలో అభివాదం చేస్తున్న దళిత సంఘాల నేతలు

**కవాడిగూడ, డిసెంబర్ 10(ఆంధ్రజ్యోతి):** ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని పలు దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు. శనివారం కవాడిగూడ డివిజన్ బండమైసమ్మనగర్ కమ్యూనిటీ హాలులో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. సమావేశంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకనరాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు మర్మాంగుల మల్లేష్ మాదిగ, ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, మాదిగ హక్కుల దండోరా జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం, మాదిగ హక్కుల దండోరా, ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సాయినాథ్, మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న పాల్గొన్నారు. మొదట ఇందిరా పార్కు చౌరస్తాలో ఏర్పాటు చేసిన తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జెండాను వారు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తామని ప్రధాని మోదీతోపాటు బీజేపీ అగ్రనేతలు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఎం కేసీఆర్ అఖిలపక్ష నేతలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. తక్షణమే ఎస్సీ కమిషన్ ఛైర్మన్‌ను నియమించాలని, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధుల వినియోగానికి ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జన్ను కనకరాజు మాదిగ, మహిళా రాష్ట్ర నాయకురాలు సరస్వతి, విజయ, సంఘం నేతలు యాకన్న, మొండికత్తి లింగన్న, జెర్రిపోతుల శ్రీనివాస్, కుచినేపల్లి రవితోపాటు వివిధ దళిత సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

Scanned with OKEN Scanner

# ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్



ఐక్యత చాటుతున్న తెలంగాణ మాదిగ హక్కుల దండోర నాయకులు

**కవాడిగూడ, న్యూస్‌టుడే:** ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోర వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కవాడిగూడ డివిజన్‌లోని బండమైసమ్మనగర్ సామాజిక భవనంలో జరిగిన తెలంగాణ మాదిగ హక్కుల దండోర రాష్ట్ర కార్యవర్గం సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అఖిలపక్షం ప్రతినిధులను దిల్లీకి తీసుకెళ్లి కేంద్రంపై ఒత్తిడి పెంచాలన్నారు. మాదిగ ఉపకులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. పెరిగిన జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచాలన్నారు. రెండు పడకల గదుల ఇళ్ల పథకంలో మాదిగలకు ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ముందుగా ఇందిరాపార్కు చౌరస్తాలో దండోర జెండాను ఎగురవేశారు. తె. మాదిగ హక్కుల దండోర రాష్ట్ర అధ్యక్షుడు మర్రాముల మల్లేశ్ మాదిగ, మాదిగ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, నాయకులు వేముల బలరాం, సాయినాథ్, కొక్కిన భూమయ్య తదితరులు మాట్లాడారు.

11.12.22

Scanned with OKEN Scanner

ఆదివారం 11 డిసెంబర్ 2022 నమస్తే తెలంగాణ

# పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి



సమావేశంలో అభివాదం చేస్తున్న మాదిగ దండోరా సంఘం నాయకులు

కవాడిగూడ, డిసెంబర్ 10: ఎస్సీ వర్గీకరణకు ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని పలువురు దళిత సంఘాల నేతలు కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తానని ప్రధాని నరేంద్ర మోదీతో పాటు బీజేపీ అగ్ర నేతలు ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని వారు కోరారు. ఈ మేరకు శనివారం కవాడిగూడలోని బండమైసమ్మనగర్‌లోని జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్‌లో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దండోరా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు, రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశ్ మాదిగ, మాదిగ ఎస్సీ ఉపకులాల రాష్ట్ర అధ్యక్షుడు చింతల రాజలింగం, మాదిగ హక్కుల దండోరా అధ్యక్షుడు వేముల బలరామ్, ఉద్యోగ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు సాయినాథ్ మాదిగ, మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షుడు కొక్కెర భూమన్న హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ మాదిగ హక్కుల దండోరా జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం దళితులను విస్మరించి చిన్నచూపు చూస్తుందని వారు ఆరోపించారు. అత్యధిక జనాభా కలిగిన మాదిగల కోసం తక్షణమే ఎస్సీ కమిషన్ చైర్మన్‌ను నియమించాలని అన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను సక్రమంగా అమలు జరగడానికి ప్రత్యేక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో మహిళా రాష్ట్ర నాయకురాలు సరస్వతి విజయ, సంఘం నేతలు యాకన్న, లింగన్న, శ్రీనివాస్, రవితో పాటు వివిధ దళత సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



నినదిస్తున్న మాదిగ ఉప కులాల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు వెంకటేశం

### రేపు చలో ఢిల్లీ...

కవాడిగూడ, డిసెంబర్ 10: ఎస్సీ 57 ఉప కులాలను 'ఏ' వర్గంలో చేర్చేతూ ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12న చలో ఢిల్లీ కార్యక్రమానికి బయలుదేరుతున్నామని ఎస్సీ ఉప కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు బైరి వెంకటేశం తెలిపారు. శనివారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల జనాభా కలిగిన ఎస్సీలలో 34 శాతం ఉన్న దళితులతో అత్యంత వెనుకబడిన 57 ఉపకులాల ప్రజలు తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఆదిముల్ల వెంకటేశ్ హోలియదాసరి, రాయిల లక్ష్మీ నర్సయ్య చిందు, బుచ్చన్న గోసంగి, మల్లెల సాయి చరణ్, ముప్పాళ్ల సుధాకర్ బైండ్ల, రాగిశెట్ట పెంటయ్య, పోతుల మల్లేశ్, బాలరాజు మాదసి కురువ, శ్రీకాంత్, లక్ష్మణ్, పవన్ పాల్గొన్నారు.

Scanned with OKEN Scanner

# మాదిగలను మోసం చేయడానికి బీజేపీ కుట్ర

**కవాడిగూడ, నవంబర్ 13 (ఆంధ్రజ్యోతి):** మరోసారి మాదిగలను మోసం చేయడానికి బీజేపీ కుట్ర చేస్తుందని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ అన్నారు. సోమవారం ట్యాంక్‌బండ్‌లోని డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ విగ్రహం వద్ద తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన మాదిగల విశ్వరూప సభకు ప్రధాని మోదీ రావడాన్ని వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే 100 రోజుల్లో ఎస్సీలను ఏ,బీ,సీ,డీలుగా వర్గీకరిస్తామని హామీ ఇచ్చినా ప్రధాని 9 ఏళ్లు కాలయాపన చేస్తూ ఎస్సీలను మోసం చేశారని మండిపడ్డారు. మందకృష్ణమాదిగ ప్రతి ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలకు మాదిగ జాతిని తాకట్టుపెట్టి డబ్బులు దండుకుంటున్నారని ఆయన ఆరోపించారు. ఎస్సీలను ఏ, బీ, సీ, డీలుగా వర్గీకరిస్తామని చెబుతున్న మాటలను తెలంగాణ మాదిగ సమాజం నమ్మే పరిస్థితిలో లేదన్నారు. దళితులు మతోన్మాద పార్టీలకు ఎప్పుడు దూరంగా ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటుక రాజు మాదిగ, తెలంగాణ మాదిగ కుల దండోరా జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం, నాయకులు కొక్కర భూమన్న తదితరులు పాల్గొన్నారు.



# ఎంపీ అర్వింద్ క్షమాపణ చెప్పాలి

- ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా టీఆర్ఎస్ శ్రేణులు, దళిత సంఘాల నిరసనలు
- మహిళా కమిషన్‌కు ఫిర్యాదు



కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌లో అర్వింద్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న టీఆర్ఎస్ నాయకులు


న్యూస్‌నెట్‌వర్క్/హైదరాబాద్, నవంబర్ 19(న
మస్తే తెలంగాణ): ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఉద్దే
ంచి నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ చేసిన
అనుచిత వ్యాఖ్యలపై శనివారం టీఆర్ఎస్ శ్రేణులతో
పాటు వివిధ దళితసంఘాలు మండిపడ్డాయి. పలు
చోట్ల నిరసన ప్రదర్శనలు, దిష్టిబొమ్మల దహనం వంటి
కార్యక్రమాలు చేపట్టాయి. అర్వింద్ వెంటనే బేషర
తుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశాయి. జగిత్యాల
జిల్లా బీర్‌పూర్, రాయికల్, జమ్మికుంట హుజూరాబాద్
తదితర ప్రాంతాల్లో టీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన
ర్యాలీలు నిర్వహించి, అర్వింద్ దిష్టిబొమ్మను దహనం
చేశారు. మల్లాపూర్ మండలం కుస్తాపూర్‌లో తెలంగాణ
జాగృతి యూత్ కార్యకర్తలు, కరీంనగర్ జిల్లా
కేంద్రంలో టీఆర్ఎస్ మహిళా నేతలు అర్వింద్ దిష్టిబొ
మ్మను దహనం చేశారు. హైదరాబాద్ లోయర్ ట్యాంక్
బండ్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద పలు
దళిత సంఘాల నేతలు ఆందోళన నిర్వహించారు. కార్య
క్రమంలో తెలంగాణ మాదిగ సంఘాల యునైటెడ్
ఫ్రంట్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కొక్కెర భూమన్న, మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షుడు మర్మాముల మల్లేశ్, ఉపాధ్యక్షుడు కృష్ణ మూర్తి, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకటేశ్, వడ్డెర కార్మిక ఐక్య సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ, అఖిల భారత అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకుడు ప్రభాకర్, దళిత సంఘాల నేతలు జమాల్‌పురం బాలనరసింహ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కమిషన్‌కు ఫిర్యాదు

ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎంపీ అర్వింద్‌పై చర్యలు తీసుకోవాలని టీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు రాష్ట్ర మహిళా కమిషన్‌తోపాటు బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. శనివారం మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డిని కలిసి ఫిర్యాదు చేసినవారిలో టీఆర్ఎస్ మహిళా నాయకులు ముక్తవరం సుశీలారెడ్డి, లీల, సువర్ణారెడ్డి, గీతాగౌడ్, ఉమావతి, ప్రభారెడ్డి, సుజాతాగౌడ్, ప్రీతిరెడ్డి, పద్మ తదితరులు ఉన్నారు. సిటీ సివిల్ కోర్టు గతంలో జారీ చేసిన ఆదేశాలను ధిక్కరించి అసభ్యంగా, అభ్యంతరకరంగా, అవమానించే రీతిలో అర్వింద్ మాట్లాడారని ఫిర్యాదులో పేర్కొన్నారు.



మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునితా లక్ష్మారెడ్డికి ఫిర్యాదు చేస్తున్న టీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు



లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న పలు దళిత సంఘాల నాయకులు

Scanned with OKEN Scanner

# సుప్రీం తీర్పును పునఃసమీక్షించాలి



అంగరెల్లి నాగరాజు

**అంబర్‌పేట, నవంబర్ 20 (ఆంధ్రజ్యోతి) :** ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పునఃసమీక్షించాలని 120 బీసీ కులాల ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు అంగరెల్లి నాగరాజు డిమాండ్ చేశారు. కేంద్రప్రభుత్వం జోక్యం చేసుకుని తక్షణమే రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుతో రిజర్వేషన్లు 50 శాతం దాటుతున్నాయని, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పుకు ఇది విరుద్ధమన్నారు. అగ్రవర్ణాల్లో కేవలం 3 శాతం పేదలుంటే వారికి 10 శాతం రిజర్వేషన్లు కల్పించారని, బీసీ జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను 27 నుంచి 50 శాతానికి పెంచాలని ఆయన డిమాండ్ చేశారు.

# కవితతో మాదిగ హక్కుల నేతల భేటీ



కవితకు వినతి పత్రాన్ని అందజేస్తున్న మాదిగ హక్కుల నేతలు

**చిక్కడపల్లి, నవంబర్20(ఆంధ్రజ్యోతి):** తమ సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని కోరుతూ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు మాదిగ హక్కుల దండోరా నేతలు ఆదివారం వినతిపత్రాన్ని అందజేశారు. తమ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, హైదరాబాద్‌లో ఆత్మగౌరవం భవనాన్ని నిర్మించాలని కోరుతూ తెలంగాణ మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొక్కెర భూమన్న, మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు మరుమముల మల్లేష్ తదితరులు వినపత్రాన్ని అందజేశారు.

Scanned with OKEN Scanner

# మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు వినతి



మాదిగ హక్కుల దండోర వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజు మాదిగ, తెలంగాణ మాదిగ సంఘాల యునైటెడ్ ఫ్రంట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొక్కెర భూమన్న ఆధ్వర్యంలో ఆదివారం ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా జనాభా ఉన్న మాదిగలకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు. హైదరాబాద్‌లో మాదిగ ఆత్మగౌరవ భవనం నిర్మించాలని, ఎస్సీ ఉప కులాలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి ఎమ్మెల్సీని కోరినట్లు వారు తెలిపారు. ఎమ్మెల్సీ కవిత సానుకూలంగా స్పందించారని, పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారంటూ వారు చెప్పారు. ఈకార్యక్రమంలో నాయకులు మల్లేశ్ మాదిగ, యాకయ్య, కృష్ణమూర్తి, ప్రభార్, బాలనర్సింహ తదితరులు పాల్గొన్నారు.

– చిక్కడపల్లి, నవంబర్ 20



Scanned with OKEN Scanner

కాంగ్రెస్ మాజీ ఎంపీలు వీహెచ్, మల్లు రవి సంఘీభావం తెలిపారు.



**ఆందోళన నిర్వహిస్తున్న ఎంపీ పసునూరి దయాకర్, ఇటుక రాజు మాదిగ తదితరులు**

# మాదిగలు ఐక్యంగా పోరాడాలి

ఈనాడు, దిల్లీ: ఎస్సీ వర్గీకరణకు మాదిగ సంఘాలన్నీ ఐక్యంగా పోరాడాలని వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కోరుతూ తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎమ్మార్పీఎస్) ఆధ్వర్యంలో శుక్రవారం జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ దయాకర్ మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర శాసనసభ రెండుసార్లు తీర్మానం చేసి కేంద్రానికి పంపిందన్నారు. అయినా ప్రధాని మోదీ మాత్రం ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడం లేదని మండిపడ్డారు. టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ మాట్లాడుతూ మాదిగలను మోసం చేస్తున్న భాజపాను వచ్చే ఎన్నికల్లో ఓడిస్తామన్నారు. ఆందోళనలో నాయకులు కనకరాజ్ మాదిగ, దండు వీరయ్య మాదిగ, శ్రీరామ్, యాకయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

GH +

22.9.2023

Scanned with OKEN Scanner

22.9.2023

# పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి

● టీ,ఏపీ ఎమ్మార్పీఎస్, టీఎంహెచ్‌డీల డిమాండ్

సాక్షి, న్యూఢిల్లీ: పార్లమెంటులో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని తెలంగాణ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (టీఎమ్మార్పీఎస్), ఆంధ్రప్రదేశ్ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఏపీఎమ్మార్పీఎస్), తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (టీఎంహెచ్‌డీ)లు డిమాండ్ చేశాయి. శుక్రవారం జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన ధర్నానుద్దేశించి వరంగల్ ఎంపీ దయాకర్ మాట్లాడుతూ ఎస్సీల ఏ,బీ,సీ,డీల వర్గీకరణకు సీఎం కేసీఆర్ అసెంబ్లీలో రెండుసార్లు తీర్మానం చేశారని గుర్తు చేశారు. కానీ కేంద్రంలోని బీజేపీ చట్టబద్ధత కల్పించడానికి ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. టీఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, టీఎంహెచ్‌డీ వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజ్ మాదిగ, ఏపీఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ మాట్లాడుతూ వర్గీకరణ చేయకుంటే రానున్న ఎన్నికల్లో బీజేపీని భూస్థాపితం చేస్తామని హెచ్చరించారు.

Scanned with OKEN Scanner

# మాదిగ దండోరా కరపత్రం ఆవిష్కరణ



దండోరా కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్సీ కవిత

**కవాడిగూడ, జనవరి 5 (ఆంధ్రజ్యోతి):** తెలంగాణ మాదిగ హక్కుల దండోరా కమిటీ రూపొందించిన కరపత్రాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనకరాజుమాదిగ, జాతీయ అధ్యక్షుడు వేముల బలరాం మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు ఎం. మల్లేష్‌మాదిగ మాట్లాడుతూ, ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడానికి ప్రధాన మంత్రిపై ఒత్తిడి తేవడానికి అఖిల పక్ష బృందాన్ని ఢిల్లీకి పంపాలని కోరారు. అలాగే నగరంలో మాదిగల ఆత్మగౌరవ భవనాన్ని నిర్మించడానికి, పదెకరాల స్థలం, రూ.పది కోట్లు కేటాయించాలని వారు కోరారు. దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాకయ్య మాదిగ, మహిళా నాయకురాలు విజయలక్ష్మి మాదిగ పాల్గొన్నారు.

Scanned with OKEN Scanner

# మాదిగల డిమాండ్ల పత్రం ఆవిష్కరణ



పత్రాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి హరీష్‌రావు

**కవాడిగూడ:**తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో మాదిగల డిమాండ్ల సాధన కోసం రూపొందించిన డిమాండ్ల పత్రాన్ని మంత్రి తన్నీరు హరీష్‌రావు బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు జెన్ను కనకరాజు మాదిగ, రాష్ట్ర అధ్యక్షుడు ఎం.మల్లేష్, జాతీయ అధ్యక్షుడు వేముల బాలరాం, నాయకులు యాకయ్య, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ జ్ఞానయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రజా సంఘాల ఫ్రంట్ నేతలు

**కవాడిగూడ, ఏప్రిల్ 11 (ఆంధ్రజ్యోతి):** అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని ఈనెల 13న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జ్ఞానయాత్రను నిర్వహిస్తున్నట్లు మాలమాదిగ ప్రజా సంఘాల ఫ్రంట్ నేతలు తెలిపారు. మంగళవారం ఫ్రంట్ నేతలు రూపొందించిన అంబేడ్కర్ జ్ఞాన యాత్ర ర్యాలీ పోస్టర్‌ను మంత్రి కొప్పుల ఈశ్వర్ టీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఇటుక రాజుమాదిగ, తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్నుకనకరాజు, ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బీఎన్ రమేష్‌కుమార్‌మాదిగ, మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు చెరుకు రాంచందర్, జైభీం సేన వ్యవస్థాపక అధ్యక్షుడు పి బల్వాంత్‌రావు, జాతీయ దళిత సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బుడ్లబాబురావులతో కలిసి ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ.. ఈనెల 13న సాయంత్రం ఐదు గంటలకు లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్దనుంచి నెక్లెస్‌రోడ్‌లో ఉన్న 125 అడుగుల విగ్రహం వరకు జ్ఞానయాత్ర కొనసాగుతుందని తెలిపారు.


12.4.2023

Scanned with OKEN Scanner

# బొడ్రాయిలా అంబేద్కర్ విగ్రహం

## తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్

## కేసీఆర్ చిత్రపటానికి 500 కిలోల గులాబీలతో పుష్పాభిషేకం



సీఎం కేసీఆర్ చిత్రపటానికి పూలాభిషేకం చేస్తున్న టీఎస్ ఫుడ్స్ చైర్మన్ రాజీవ్‌సాగర్

హైదరాబాద్/హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 13 (నమస్తే తెలంగాణ)/కవాడిగూడ: హైదరాబాద్ మహానగరానికి బొడ్రాయిగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం నిలువనుందని తెలంగాణ ఫుడ్స్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్ అన్నారు. భారీ అంబేద్కర్ విగ్రహం నిర్మించడంతో పాటు.. తెలంగాణ పరిపాలన సౌధం సచివాలయానికి బీఆర్ అంబేద్కర్ పేరు పెట్టినందుకు అన్ని కులసంఘాల నేతలతో కలిసి ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద కేసీఆర్ చిత్రపటానికి 500 కిలోల గులాబీలతో పూలాభిషేకం చేశారు. రాజీవ్ సాగర్ మాట్లాడుతూ.. బాబాసాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు రాంచందర్‌మాల, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఇటుక రాజు మాదిగ, జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షుడు పీ బల్వంత్‌రావు మాల, టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు బీఎన్ రమేశ్‌మాదిగ, తెలంగాణ స్టేట్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు కే గిరిందర్ మాల, మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జీ చెన్నయ్య, జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కరణం కిషన్, దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు జన్ను కనక రాజు, దళిత నేతలు రావుల విజయ్‌కుమార్, గంధం రాములు, గంప రాజేశ్, బూడాల బాబురావు, శేఖర్, శ్రీకాంత్, డేవిడ్ జంపాల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

### యువకుల పాదయాత్ర

దేశంలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహావిష్కరణ మహోత్సవాన్ని తిలకించేందుకు నలుగురు యువకులు పాదయాత్రగా తరలివస్తున్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ నుంచి ట్యాంక్‌బండ్ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వరకు సుమారు 55 కిలోమీటర్ల దూరం పాదయాత్ర చేస్తున్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రచారం చేయడంతోపాటు బీఆర్ఎస్ ప్రభుత్వానికి మద్దతుగా యువకులు కానుకుంట సుదర్శన్, లంబ రాజు యాదవ్, సుముద్రం యాదగిరి, ఐలేష్ ముదిరాజ్ ఈ పాదయాత్ర చేపట్టారు.

# ప్రపంచ మానవాళికి స్ఫూర్తి అంబేడ్కర్

**చిక్కడపల్లి, ఏప్రిల్ 13(ఆంధ్రజ్యోతి):** ప్రపంచ మానవాళికి స్ఫూర్తి అంబేడ్కర్ అని రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ పూర్వ ముఖ్య కమిషనర్ బుద్ధ మురళి అన్నారు. అంబేడ్కర్ సాహిత్యం, సిద్ధాంతాలు కేవలం ఒక దేశం, వర్గం ప్రజలకు పరిమితం కాదన్నారు. త్యాగరాయగానసభ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎందరో మహానుభావులు కార్యక్రమంలో భాగంగా గురువారం కళాసుబ్బారావు కళావేదికలో బాబాసాహెబ్ అంబేడ్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా బుద్ధ మురళి హాజరై మాట్లాడారు. చిన్న రాష్ట్రాలు అవసరమని అంబేడ్కర్ రాజ్యాంగంలో గుర్తించిన నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దానికి గుర్తుగా రాష్ట్ర సచివాలయానికి ఆయన పేరు సీఎం కేసీఆర్ పెట్టారని అన్నారు. గానసభ అధ్యక్షుడు కళా జనార్దనమూర్తి అధ్యక్షత వహించిన సభలో పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా, దివ్యాంగుల సంఘం జాతీయ నాయకులు నాగేశ్వరరావు, మూలవాసి ఉద్యమకవి మాస్టార్జీ పాల్గొన్నారు.

### మాల, మాదిగ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో..

**కవాడిగూడ:** అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం నుంచి మాల, మాదిగ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్‌లోని 125 అడుగుల భారీ అంబేడ్కర్ విగ్రహం వరకు జ్ఞానయాత్రను నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి జ్ఞానయాత్ర ర్యాలీని మంత్రి కొప్పుల ఈశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్‌సాగర్, తెలంగాణ బేవరేజస్ చైర్మన్ గజ్జల నగేష్, మాలమాదిగ ప్రజాసంఘాల ఫ్రంట్ నాయకులు ఇటిక రాజు మాదిగ, రాంచందర్ మాల పాల్గొన్నారు.

### 500 కిలోల గులాబీ పూలతో అభిషేకం

125 అడుగుల అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయడంతో పాటు నూతనంగా నిర్మించిన రాష్ట్ర సచివాలయానికి సైతం అంబేడ్కర్ నామకరణం చేసినందుకు దళిత సంఘాల ఆధ్వర్యంలో గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహానికి, కేసీఆర్ చిత్రపటానికి తెలంగాణ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్ ఆధ్వర్యంలో 500 కిలోల గులాబి పువ్వులతో పుష్పాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య, మాల మాదిగ ప్రజాసంఘాల ఫ్రంట్ నేతలు ఇటుక రాజు మాదిగ, జన్ను కనకరాజు మాదిగ, బీఎస్ రమేష్‌కుమార్ మాదిగ, చెరుకు రాంచందర్‌మాదిగ, బల్వంత్‌రావు, జాతీయ దళిత సంక్షేమ సంగం వ్యవస్థాపక అధ్యక్షుడు బుడ్డ బాబురావు, వివిధ సంఘాల నాయకులు భైరి రమేష్, గిరిధర్, కరణం కిషన్, రావుల విజయ్, రాములు, రాజేష్, శేఖర్, శ్రీకాంత్, డేవిడ్ జంపాల రాజేష్, సాల్మాన్‌రాజు తదితరులు పాల్గొన్నారు.



### కేటీఆర్‌కు కృతజ్ఞతలు

డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ 125 అడుగుల విగ్రహాన్ని సచివాలయం వద్ద ఏర్పాటు చేసి శుక్రవారం సీఎం కేసీఆర్, అంబేడ్కర్ మనుమడి చేతుల మీదుగా ప్రారంభిస్తున్న సందర్భంగా గురువారం మంత్రి కేటీఆర్‌ను బీఆర్ఎస్ గ్రేటర్ సీనియర్ నాయకుడు ఎమ్మెన్ శ్రీనివాస్‌రావు కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

**- రాంనగర్, ఏప్రిల్ 13 (ఆంధ్రజ్యోతి)**

### 10కే వాక్ ఫర్ సోషల్ జస్టిస్

**రాంనగర్/కవాడిగూడ:** కుల వివక్షను అంతం చేద్దాం- సామాజిక న్యాయ్యాన్ని సాధిద్దాం అనే నినాదంతో గురువారం లోయర్ ట్యాంక్‌బండ్‌లోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో 10కే వాక్ ఫర్ సోషల్ జస్టిస్ నిర్వహించారు. పాదయాత్ర అంబేడ్కర్ విగ్రహం వద్ద నుంచి లిబర్టీ, నారాయగూడ మీదుగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం వరకు సాగింది. ఈ పాదయాత్రకు ముఖ్య అతిథులుగా బీవీ రాఘవులు, సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్కా రాములు, ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్క ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి, కేవీపీఎ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు, సీఐటీయ రాష్ట్ర కార్యదర్శులు జె.వెంకటేష్, ఎస్వీ రమ, శ్రీకాం వంగూరి రాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు పాల్గొన్నా

### ప్రపంచం అబ్బురపడేలా అంబేడ్కర్ విగ్రహం ఏర్పా

**రాంనగర్:** ప్రపంచం అబ్బురపడేలా, భారతదే గర్వించేలా హైదరాబాద్ నడిబొడ్డున భారత రాజ్యా నిర్మాత డాక్టర్ బీ.ఆర్.అంబేడ్కర్ 125 అడుగుల హాన్ని సీఎం కేసీఆర్ ఏర్పాటు చేయడం గొప్ప విష మని బీఆర్ఎస్ గ్రేటర్ నాయకుడు సిరిగిరి శ్యా అన్నారు. గురువారం రాంనగర్‌లో ఆయన విలేకరుల

Scanned with OKEN Scanner

నమస్తే తెలంగాణ శుక్రవారం 14 ఏప్రిల్ 2023 హైదరాబాద్

# జ్ఞాన యాత్ర ప్రారంభం

## అంబేద్కర్ విగ్రహానికి మంత్రి కొప్పుల ఈశ్వర్ నివాళి



అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పిస్తున్న మంత్రి కొప్పుల ఈశ్వర్

కవాడిగూడ, ఏప్రిల్ 13 : డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకొని బుధవారం లోయర్ ట్యాంక్‌బండ్ అంబేద్కర్ విగ్రహం నుంచి మాల, మాదిగ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నెక్లెస్ రోడ్‌లోని 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహం వరకు జ్ఞాన యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ జెండా ఊపి ప్రారంభించారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి గజ మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మేడే రాజీవ్ సాగర్, తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జల నాగేశ్, మాల, మాదిగ ప్రజా సంఘాల ఫ్రంట్ నేతలు ఇటిక రాజుమాదిగ, రాంచందర్ మాల, రమేశ్‌కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

Scanned with OKEN Scanner